సీ॥ తన శిష్యుఁడును నాప్రతాపునిమంత్రియు,
నగు నిందుటూరి యన్నయ్యఁ బిల్వఁ
బనిచి నీవెప్పుడు భక్తితో నరవత్తు,
ముగుర నర్చింతువు ముఖ్యవృత్తి,
తత్ప్రీతిగా మాహ్రవతస్థుల కొకగ్రామ
మిప్పించు మీధరాధీశుచేత,
ననవుడు నతండా మహాప్రసాదంబని,
యిప్పించె దోకిపఱ్ఱిదద్ధభక్తి,

ఆ॥ నందుప్రతివసించి రగవత్తుముగురును, దాసుప్రేమఁగనడ భూమిఁదిరిగి,
యచటభక్తులెల్ల నతిభక్తి సేవింపఁ, గొంతకాలముండి యంతమీఁద ॥

ఆ॥ వార్థకమ్ముగదియ వచ్చెనింద్రియముల, పాటవంబుడిగిన మద్వ్రతంబు
గడిదిగాన బాహ్యకర్మముల్ మాని స, మాధినుందుననుచు మదిదలంచి ॥

క॥ నాపట్టిన వీరవ్రత, మాపట్టున వదలకుండ నిన్నిదినంబుల్
గాపాడిరి భక్తులికన్, వ్యాపారము మానవలయు ననితలంచిమదిన్ ·

చ॥ కలిమల భంగచంగ శివగంగకుఁ జెంగట కల్కెమన్నురిన్
బలకల గుంటిమాయిన సమాధి రచింపఁగఁ జేసి భూతిలోఁ
దలముగఁ బోసి యందుపయిఁ దావసియించుచుఁ గావగ న్నుభృ
త్యుల నియమించి నిశ్చలతనుండె వృషేంద్ర పదాంతరంగుఁడై ॥

ఆ॥ అప్పుడీశ్వరుడు నిజాకృతిదాల్చి, పరమపురుషుకడకు నరుగుదెంచి,
రమ్ము కొనిచనియెద రజతాద్రికనవిని, సోమధరునకనియె సోమగురుడు ॥

ఆ॥ ఈసమాధి లోకులిందఱు నెఱుగంగ, నిచ్చనన్ను శూలి యిటురులెరుగ
కుండఁ దలుపువెడలి కొనిపోవజనులెల్ల, బూటకీడు పాటిపోయెనండ్రు ॥

క॥ ననునీసమాధి దెరవక, కొనిపోయిన నింతకతడు గ్రుళ్లకయున్నె
ంపు రితిరులీనిం, దను జెందక యుండనన్ను దగఁగొంపామ్మా ।

ద్వి. ములుకత్తినుచ్చు కోకలుఁజూడఁగొడుపు
లలి తిత్తినిడి దొడ్డమొలఁ గచ్చకట్టి
గాలిదప్పపువెంట్రుకలు దూలియాడ
నీలవెట్టుచు నిటిమిటిమి చూచుచును,
గుక్కలఁబిలుచు చుటిక్కవెట్టుచు
నెక్కొన నొరగాల నిలుచుచుఁజనుచు,
గొడ్డలి బరిగమ్మికూటి కుండయును,
దుడ్డుఁ గోలయుఁబట్టి తోడితోడికొన్ని
మేకపిల్లలఁ దనచాఁకటి నిటికి
పీకదబ్బరవాటు విసిరివేయుచును
కోన్ని మేఁకలరొప్పికొని వచ్చితుమ్మ
నున్నకాయల రాల్చియును నంతఁబోక" బసవ III

ప్రకృతి వర్ణనమున నీతనికోడికూతను వర్ణించునేర్పు రమణీయ మైనది.

ద్వి. తొలి కోడి కనువిచ్చి నిలిచిమైవెంచి
జలజలరెక్కలు నడలించి నీల్గి
గ్రక్కునఁగాలార్చి కంఠంబు విచ్చి
ముక్కున నీఁకెలు చక్కల్పి, కడుపు
వెక్కించి, మెడసాచి, నిక్కి మిన్నూచి
కొక్కొక్కొకుఱ్ఱని కూయకమున్న పండితా. చరిత్ర II

ఇందు తెల్లవారిఝామున కూయుకోడి వివిధావయవవిక్షేపముల వైఖరిని వర్ణించి కండ్లకు కట్టినట్లుచేసినాఁడు కవి. ఇట్టి వర్ణనలను బట్టి కవికిఁగల సూక్ష్మమైన కవితాదృష్టి గాంచనగును.

దసరుసర్ఘ్య శ్రీ ముక్తాఫలంబట్లు
గనియు మీఁదఁబ్రాచి గప్పియుండియును
నమలినంబైన గంగాంబువు లట్లు; ”
మార్మేఘ పటలంబు దూరఁగప్పియును
నిర్మల రవిదీప్తి నిలచినయట్లు,
యసలార శంబర చర్మావృతుండయ్యు
ననదృశైశ్వర్య సమగ్రత దనర”

(పండిత, పురాతన, 391-2)

మఱియు

“ నెఱిసంకురించు ద్రుమానికి నీరుమాని
నెఱవట్టి కొంటికి నీరెత్తినట్లు;
గుతిలుఁడై జాతి నాగులఁ జంపుచుండి,
ప్రతిమనాగులకును బాలొయ్యినట్లు;
వడిగొని భుజయించు వదనముండంగ,
గడిసేసి పెడతలఁ గుడుచుచందమున,
నొనర ముందటి శిరంబుండ మోకాలి
కినిసేసవెట్టంగఁ క్రియగొనినట్లు;

(పండి, దీక్షా. పు. 202.)

ఇట్లే బసవపురాణమున పుట 97, 210 మొదలగు చోట్లఁగూడఁ గలవు. కొన్నిచోట్ల నితఁడు పండితారాధ్యుడు శివతత్వ సారమున వాడిన యుపమానములనే వాడినాడు. ఇది యట్టిది

“ ఆడంబరంపు దేవార్చనలెల్ల
నొడువఁబోసిన యుదకంబులట్లు”—(దీక్షా ప్ర. పు 200.)

కనుగవ మంటలు గ్రమ్మ దన్దాన
కొని కాలఁ గూడ ముక్కున బొగలెగ్యసల,
దనువున చెమటయు, దాపంబుదనర,
మనసు గలంగ, బొమ్మలు ముడి వడఁగ,
మొలక మీసలు రోమములు నిల్వఁబడఁగ
గళము బిగియ నూరువులు సందడింప
నురు గోపహతి బంధు లుఱికి ముఱికి గిఱ,
గరములు శిరమును గడ గడ వణఁక,
కటములుపొంగ, మొగంబు కెంపెక్క,
తట తట దండం బదర నోష్ఠ ముదర,
బలుకులు తొట్రిల పడఁగ నెంతయును
గలుషంబు ముదము పెన్గర్వంబు నదర ''

—(మహిమప్ర. 4. పుట)

మఱియు,

"సన్నుతి సేయుచుఁ జెన్నారు క్రొత్త
కన్నులు సూచుచు గడుచిత్ర మనుచు,
గారవించుచుఁ గేళికలు సేసి కొనుచు,
దారును గినియుచు దాళి గించుచును,
బాడుచు, నొనగులు వీడుచు, గములు
గూడుచు, నలిరేఁగి యాడుచుఁ, జేరి
చూతము రండంచుఁ జూడరో చాటుచుఁ
జేతులు వీచుచు, చెలఁగి యార్చుచును
బొబ్బలు వొడుచుచు, పొంగుచు చెలఁగి,
యుబ్బుచు సంతసం బుత్సహింపుచును,
బొంగు, భళా యనుచు, శరణంచు నవ్వులు

రగడ

(శ్రీ) వృషాధినాయక ప్రసిద్ధ భావ శరణు బసవ
తావకాంఘ్రిసేవకాఘ దాహ దాహ ,,
నందిత ద్వితీయ శంభు నామధేయ ,,
వందిత త్రిలోక నిబుధవర నికాయ ,,
అచల శైవ ధర్మనిర్ణయావతార ,,
ప్రచుర యుగమితాంఘ్రి ధర్మపథ విహార ,,
ప్రమథగణ పద ప్రసిద్ధ పట్టభద్ర ,,
ప్రమథ శాశ్వత స్వలాభ భావశుద్ధ ,,
సురవినుత శిలాద లబ్ధ సుకృత రూప ,,
హరగళాబ్ధి జాత చిన్మయ ప్రదీప ,,
కమలభవ శిరః కరాబ్జ కాల రుద్ర ,,
సుమహదంబుజాక్ష కుణపశూల రుద్ర ,,
నియత విష్ణు శల్యహార నీల రుద్ర ,,
ఖ్యాత భూత పంచకాత్మ కాల రుద్ర ,,
నారసింహ దళన శరభ నామరుద్ర ,,
భూరి మత్స్య కూర్మ హారణ భూమరుద్ర ,,
* * * * *
* * * * *
శరణు, శరణు, శరణు, బసవ, శరణు, శరణు, శరణు,బసవ॥

అంత్యము:—

క॥ శరణ స్తవ కల్ప కుజాం
కురపద శాఖాభిజాత నవ కుసుమాళ్లో
త్తరశత నామంగళ బస
వర సంగర్పి సిద్ధ పాల్కురి సోమాంక॥

శ్రీనాథుని రచనయందు మూలమందుగల శ్లేషవ్యంగ్యములు పరిత్యజింపఁబడినవి. మూలమందలి రచన హృదయమును ద్రవింపఁజేయు నటులున్నది మఱియొకఘట్టమైన కన్నప్ప చరిత్రమందలి తారతమ్యమును విచారింతము. పాల్కురికిసోమన రచన యిది. అరణ్యమున శివలింగమును గాంచి కన్నప్ప పలికిన పలుకులివి.

“బాసగాదింక నీ ప్రాణలింగంబుఁ
బాసిపోఁదగదు, మాపల్లె యాకేతని;
గ్రక్కునఁ గొనిపోయి కట్టము, బోక
నిక్కడ నునుపరాఁదెండఁగాలంగ,
బుద్ధులు సెప్పియు బుజ్జగించియును
తద్దయుఁగీడ్పడఁ దగఁ జెడ్డుపెట్టి
వలసిన వస్తువుల్ లిటఁ దెచ్చి యిచ్చి
వలపించి కొనిపోవ వలెనని తలఁచి
పరమ హర్షమున విస్ఫారాంగుఁడగుచు
వరముగ్ధ భావన వారునకిట్లనియె
“అక్కటా, యిదియేమి వాఁడ, రొక్కరుడ
యిక్కడనుండుట యేమికారణమొకొ
తలనూప కేయూరి తమ్ముళ్లతోడ
నలిగివచ్చితి సెప్పు మలుక దీర్చెదను
గొరగలుమ్రొత్త పత్తిరిఁ బూజసేయ
మరులెత్తివచ్చితో యొరులతరాలవికి,
పరసల ద్రొక్కునఁ బడఁ జాలకీవు
సిరిగిరి నుండక సుధిగి వచ్చితివో?
జటలకు నోడలికి నవతులకు వేర
నుడుపజాలక వచ్చి యడవి జొచ్చితివో,